# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
5 మార్చి 2026


## రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు
# మతసామరస్యానికి నిదర్శనం



**అశ్వాపురం, మార్చి 4 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీదులో బుధవారం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసంలో ఖురాన్ అవతరించిన సందర్భంగా ముస్లింలు భక్తి, శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షను ఆచరిస్తారని తెలిపారు. ఉపవాసం ద్వారా ఆకలి బాధను అనుభవించి, అవసరమైన వారికి సహాయం చేయడం, దానధర్మాలు చేయడం, తోటి వారి పట్ల దయ, కరుణ చూపించడం వంటి విలువలను అలవర్చు కుంటారని వివరించారు.
మహమ్మద్ ప్రవక్త ఉపదేశించిన సన్మార్గాలను అనుసరిస్తూ ఐదు పూటల నమాజు, జకాత్, ఫిత్రా, హజ్ యాత్ర వంటి ఆచారాలను పాటించడం ద్వారా ఆధ్యాత్మిక వికాసం కలుగుతుందని చెప్పారు. ఉదయం సహరీతో ప్రారంభ మయ్యే ఉపవాసం సాయంత్రం ఇఫ్తార్‌తో ముగుస్తుందని, ఈ సమయంలో కఠిన నియమాలను పాటిస్తూ ఉపవాస దీక్షను నిర్వహిస్తారని పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసాన్ని ముస్లింలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, సూది రెడ్డి గోపిరెడ్డి, తూము రాఘవులు, భూక్య చందూలాల్, గద్దల రామకృష్ణ, తుర్రం సమ్మయ్య, దేవబోయిన మహేష్, కాట్రాజ్ రాంప్రసాద్, గజ్జి మనోజ్, జామా మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు, మత గురువులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం
# విజయవంతం చేయాలి





### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల ప్రతినిధి మార్చి 4( నినాదం)**
జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజులపాటు నిర్వహించు ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఈనెల 5న మండల స్థాయిలో తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి 99 రోజుల కార్యక్రమాలపై ప్రణాళిక తో ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం 10 అంశాలతో ఐదు దశల్లో నిర్దేశిత తేదీలలో ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున అందుకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. మార్చి 6వ తేదీన గ్రామస్థాయిలో గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో వివిధ సంక్షేమ పథకాల అమలు, చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలను సమగ్రంగా రూపొందించి సమర్పించాలన్నారు. భూభారతి, ట్రేడ్ లైసెన్స్, భవన నిర్మాణాల అనుమతులు, తదితర అన్ని దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి కార్యాలయం మొదలుకొని అన్ని గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ తరపున చేయాల్సిన కార్యక్రమాలను వివరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎన్సిడి స్క్రీనింగ్ లో, టీబీ పరీక్షల్లో చాలా వెనుకబడిందని, 99 రోజుల కార్యాచరణలో లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతి గురువారం మండల స్థాయిలో ఇందిరమ్మ ఇళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వంద శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. వ్యవసాయం, మహిళా సంక్షేమం, యువత, పర్యావరణం, తదితర విషయాల్లోనూ ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లి జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో ముందుండేలా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేసేందుకు తమ శాఖ తరపున అవసరమైన సహాయ, సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా కట్టడి చేశామని, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, పోలీస్ శాఖ తరపున ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హోలీ వేడుకలు

**సిద్దిపేట మార్చి 4 (నినాదం):**
హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హోలీ వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ హోలీ వేడుకల కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు ప్రజలతో మమేకం అవుతూ రంగులు చల్లుకుంటూ డీజే పాటల మధ్య నృత్యాలు చేస్తూ హోలీ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ చెడుపై విజయమే ఈ హోలీ పండుగ అని పట్టణ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజలకు తీయటి కబురు

### వేసవికాలం మూడు నెలల ముందస్తు రేషన్ బియ్యం

**కీసర, మార్చి 4 (నినాదం)**



కీసర, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజలకు వేసవికాలం ప్రజలు రేషన్ గురించి పడగాపులు కాయకుండా తీపి కబురు తెలియజేశారు. దీనిలో భాగంగా రేషన్ షాపుల వద్ద వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జనాలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా మూడు నెలల రేషన్ ను ఒకేసారి ఇవ్వడం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బిజెపి సీనియర్ నాయకుడు కౌకుంట్ల చంద్ర రెడ్డి అన్నారు బుధవారం మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు దగ్గర అయ్యేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చరగని ముద్ర వేసుకున్నాడని కౌకుంట్ల చంద్ర రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలను సర్వసమానంగా చూసే విధంగా ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. రేషన్ షాప్ ల వద్ద వందల సంఖ్యలో క్యూ లైన్ కట్టడం వల్ల వేసవి దృష్టిలో ఉంచుకొని మోడీ ఈ నిర్ణయం తీసుకోవడంపై కౌకుట్ల చంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## ఇరాన్‌పై అగ్రరాజ్య దాడుల పట్ల... భారత్ స్పందించాలి

### సిపిఐ (ఎంఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్షావలి

**జవహర్ నగర్, మార్చి 4 (నినాదం):**



పశ్చిమ ఆసియా దేశాలలో ఆధిపత్య దురాక్రమణ దాడుల నివారణకై కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించాలని సిపిఐ ఎంఎల్ చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్షావలి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించి 30 క్షిపణులతో ఇరాన్ పై దాడులకు పాల్పడి ఆ దేశ సుప్రీం లీడర్ ఖమోనితో పాటు ఆయన కుటుంబ సభ్యులను, 40 మంది కమాండర్లను హతమార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. నిత్యవసర ధరలు పెరిగి ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని పేర్కొన్నారు. భారత్ ఇతర దేశాల శాంతి కొరకు అమెరికా ఇజ్రాయిల్ దేశాలపై ద్వైపాక్షిక చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా షేక్షావలి విజ్ఞప్తి చేశారు.

# పుట్టగొడుగుల్లా పెరుగుతున్న వాటర్ ప్లాంట్లు...


### పట్టించుకోని అధికారులు...! లక్షల్లో ఆదాయం..!

**పాలేరు మార్చి 04( నినాదం)**
పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి: ఈ కాలంలో నీళ్లు అంటేనే పెద్ద వ్యాపారం అయిపోయింది. ఎక్కువమంది ప్రజలు మినరల్ వాటర్ కు ఆకర్షితులు అవ్వడంతో మినరల్ వాటర్ కు భారీగా డిమాండ్ పెరిగింది. మినరల్ వాటర్ తాగే మనిషుల సంఖ్య అదికంగా ఉండడంతో ప్రతి వీధిలో పుట్టగొడుగుల వాటర్ ప్లాంట్లు పుట్టుకొస్తున్నాయి. ఇక పలు ప్రాంతాల్లో మాత్రం బోరు, నల్లా నీటి శుద్ధి చేసి మినరల్ వాటర్ గా అమ్ముతూ మినరల్ వాటర్ ప్లాంట్ వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ రోజులలో మినరల్ వాటర్ తాగని మనిషి లేనన్నది లేదు.పోటా పోటీనా ప్రతి వీధికి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తూ వ్యాపారస్తులు సొమ్ముచేసుకుంటున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ల పర్మిషన్ల పై కూడా అధికారులు కన్నెత్తి చూడరు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే స్థానిక అధికారుల పర్మిషన్ తప్పనిసరి. కాగా అధికారుల నిర్లక్ష్యం వల్ల వ్యాపారస్తులు ఇష్టానుసారంగా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

**ఒక వ్యాపారి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలంటే..**

తప్పనిససరిగా ఐఎస్ఐ(ISI) మార్క్ సర్టిఫికేట్ తీసుకోవాలి. ప్రతి ఒక్క వాటర్ ప్లాంట్ కు ఒక ల్యాబ్ ఉండాలి. నేలకొండపల్లిలో ఉన్న ఒక్క వాటర్ ప్లాంట్ కి కూడా ల్యాబ్ లు లేవు ఆ వాటర్ ప్లాంట్ నడిపించే వ్యాపారి మినరల్ వాటర్ ప్లాంట్ పై అవగాహన కలిగి ఉన్న వ్యక్తులు తప్పని సరిగా ఉండాలి. నీటిలో మినరల్స్ ఎంత శాతం ఉన్నాయో ఫార్మాసిస్ నిర్ధారణ చేయాల్సి ఉంటుంది. ఫిల్టర్ చేసిన నీటిని బయటికి అమ్మాలంటే అందులో సరైన మొతాదు లా లవణాలు, ఖనిజాలు ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా ప్లాట్ లో పని చేసే ఉద్యోగినికి, వ్యాపారస్తుడి కి ఎలాంటి రోగాలు లేకుండా ఉండేలా చూస్తూ, ఏడాదికి రెండు సార్లు వైద్య పరీక్షలు (మెడికల్ టెస్ట్) చేయించాలి.





**అడుగంటి పోతున్న భూగర్భ జలాలు.**

నీటి వ్యాపారం అధికంగా మారిపోవడం తో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి ( గ్రౌండ్ వాటర్ ప్లాంట్ లేని ఊరు లేదు. ఆ వాటర్ ప్లాంట్ నడిపేందుకు బోర్ల నుండి నీటిని బాగా వాడుకోవాల్సి వస్తుంది. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల,100 శాతం నీరు ఉంటే అందులో 50శాతం నీరు ఫిల్టర్ అయి మినరల్ వాటర్‌గా,తయారవుతు ంది మిగతా 50 శాతం నీరు కెమికల్,తో కూడుకొని వృదా గా వదిలేస్తారు. ఉదాహరణ కు బోరు నుండి ఒక లీటర్ వాటర్‌ను తీస్తే అందులో ఫిల్టర్ చేసిన వాటర్ 500 గ్రాములు కాగా మిగతా 500 గ్రాముల వాటర్ వృదాగా బయటికి పంపించివేస్తారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల నుండి నీరు రాక చెరువులు కుంటల నుండి నీటిని ట్యాంకర్ల ద్వారా తీసుకువచ్చి వాటర్ ప్లాంట్‌ల కు వాడుతారు.

**మినరల్ వాటర్ తాగితే ఈ సమస్యల భారిన పడాల్సిందే**

ఇప్పుడు ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్ నే ఎక్కువ గా తాగుతుంటారు. ప్రజలు ప్రయాణించేప్పుడు, ఇంటి అవసరాలకు, ఎలాంటి కార్యాలు చేసినా మినరల్ వాటర్ వాడుతున్నారు. మినరల్ వాటర్ లో పోటాషియం, మెగ్నేషియం, కాల్షియం వంటి అవసరమైన ఖనిజాలు ఉంటాయి. మంచి రుచికరంగా నీరు ఉండాలని వీటిని మొతాదు ను మించి వాడుతారు. మొతాదును మించి కెమికల్స్‌ను వాడడం వల్ల నీరు రుచికరంగా ఉంటాయి కాని మనిషి ఆరోగ్యం మాత్రం నాశనం కావడం ఖాయం. ఈ నీటిని తాగిన మనిషి శరీరంలో అనేక సమస్యలు వస్తుంటాయి. వీటి వల్ల మనిషి కండరాల తిమ్మిరి, అలసట, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. తాగే నీటి లో ఉప్పు, కాల్షియం, సోడియం, బోరాన్ వంటి మూలకాలు ఉండాలి. అయితే ఈ అన్‌బ్రాండెడ్ కార్బా నీటిలో అలాంటివి ఉండవు. ఈ తరహా నీటి ని తాగడం వల్ల నీటి ద్వారా వచ్చే వ్యాధులు, బి12 లోపం, కిడ్నీ ఎఫెక్ట్, లివర్ సైడ్ ఎఫెక్ట్, క్యాన్సర్ తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

## ఎన్నికల హామీని నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్


**సిద్దిపేట మార్చి 4 (నినాదం ప్రతినిధి):**
అక్కన్నపేట మండలం రామవరం గ్రామ లో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాడు గ్రామంలోని పదో వార్డులు నీటి సమస్యతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సమస్యలు గుర్తించిన వార్డ్ మెంబర్ స్రవంతి ప్రకాష్ రెడ్డి తో కలిసి వాటిలో సింగిల్ ఫేస్ మోటర్ ఫిట్టింగ్ చేయించి నీటి సమస్యకి పరిష్కారం చూపారు. ఎండాకాలంలో ప్రజలకు నీటి సమస్య రాకుండా పరిష్కారం చూపడంతో ఆ వార్డు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లింగాల కనకయ్య గ్రామ కార్యదర్శి రామ్ వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.


## ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం

**మల్హార్ మార్చి 3 (నినాదం);**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకుని కొయ్యూరు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎడ్లపల్లి మోడల్ స్కూల్లోనీ విద్యార్థులకు జరిగింది.తదనంతరం పిల్లలకు ఎస్సే కాంపిటీషన్ నిర్వ హించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ M.d. ఇక్బాల్ హుస్సేన్ ,సెక్షన్ ఆఫీసర్ ఇంతి యాజ్ హుస్సేన్, లక్ష్మణ్, ఎఫ్బి వాలి సాయి కృష్ణ, నిఖిత, మహేందర్, నరేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై నివారణ అందరి బాధ్యత

### డిప్యూటీ ఎఫ్ ఆర్ వో రవికుమార్. రవి ప్రకాష్





**చేవెళ్ల మార్చి 4 (నినాదం):-**
అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, రవికుమార్, రవి ప్రకాష్ సూచించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పట్టణ పరిధిలోని మల్కాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, మొయినాబాద్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికుమార్, చిల్కూర్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి ప్రకాష్ పాల్గొన్నారు.. అనంతరం విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై కనీస అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలపై వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాల నుండి ప్రాణ నష్టం ఆస్తి నష్టాన్ని నివారించడానికి, ప్రమాదం జరుగుతున్న సమయంలో భయాందోళన చెందకుండా చాకచక్యంగా వ్యవహరించి, ప్రమాదాలను తప్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిల్కూర్ హెడ్ మాస్టర్ లత, పాఠశాల సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### సీఐ భూపాల్ శ్రీధర్
### రోడ్డు ప్రమాదాలపై పోలీసుల అరైవ్, అలైవ్, అవగాహన కార్యక్రమం



**చేవెళ్ల మార్చి 04 (నినాదం):-**
రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాల నివారణకై "అరైవ్ అలైవ్" కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. బుధవారం రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్–అలైవ్' కార్యక్రమాన్ని చేవెళ్ల మండల పరిధిలోని చన్ వెల్లి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది, యువత, విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ కట్టుకోవడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమని తెలిపారు. నిర్లక్ష్య డ్రైవింగ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న జాగ్రత్తలు ప్రాణాలను కాపాడగలవని చెప్పారు. అరైవ్–అలైవ్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా రహదారి భద్రతపై చైతన్యం తీసుకురావడం లక్ష్యమని వెల్లడించారు. ఈ ఎస్సై శిరీష, సర్పంచి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## అంకమ్మ తల్లి జాతరలో ప్రభల సందడి..!

**పాలేరు మార్చి 04( నినాదం)**
ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం శ్రీ అంకమ్మ తల్లి జాతర ను రెండో రోజు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో అమ్మ వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో గ్రామ ప్రభల కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ప్రభలను గ్రామస్తులు పోటీ పడి ప్రభలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ప్రభల ను తిలకించేందుకు పరిసర ప్రాంతంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. జాతర తో గ్రామంలో సందడి నెలకొంది. అంకమ్మ దేవాలయం కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో జాతర వేడుకలు కనుల పండుగా జరుపుతున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరగాని యల్లయ్య తో పాటు పాలకవర్గం సభ్యులు, దేవాలయం కమిటీ నిర్వహాకులు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల నూతన ఆర్డీవో గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పార్థసింహారెడ్డిని పామెన వార్డు కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, విజయ్, సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు..

**-చేవెళ్ల, నినాదం**





చేవెళ్ల నూతన ఆర్డీవో గా పార్థసింహారెడ్డి బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, యువ నాయకుల సురేష్ ఆర్డీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూల బొకే అందజేసి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..

**-చేవెళ్ల నినాదం**

గురువారం, తెలంగాణ
5 మార్చి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# వైభవంగా హోలీ సంబరాలు





**కల్వకుర్తి, మార్చి 04 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలోఅంగరంగ వైభవంగా, అత్యంత ఆనందోత్సాహాలతో ఆర్యవైశ్య మహాసభ,వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ హోలీ సంబరాలలో ముఖ్య అతిథిగా ఎఆ సేవా సంకల్ప్ ఖజ+ఖీ జూలూరి రమేష్ బాబు (ఇంటర్నేషనల్ సెక్రెటరీ సర్వీసెస్) పాల్గొని కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు. వారి సమక్షంలో జరిగిన ఈ వేడుక అందరికీ మరపురాని అనుభూతిగా నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతకు ప్రత్యేకంగా ఓకే వేదికపై కలిసికట్టుగా అందరం హోలీ పండుగను ఆనందంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. రంగుల హోలీ ఆనందాలు ప్రతి ఇంట సంతోషాలు, శాంతి, ఐశ్వర్యాలు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు, ఆర్యవైశ్య మహిళలు, వాసవి క్లబ్ సభ్యులు, వనిత మహిళా క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం


## ఎంపీడీవో క్రాంతి కుమార్

**మల్హర్, మార్చి 4 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్రం తాడిచెర్ల లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై చర్చించుటకు గాను ఎంపిడీవో క్రాంతి కుమార్ గురువారం ఉదయం 11:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించబడును. ఇట్టి సమావేశమునకు మండలం లోని అన్ని పంచాయతీ కార్యదర్శులు మరియు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరడమైనది.

# ఇదేం వక్రబుద్ధి సారు..!!

### కొంత కాలం స్తబ్దతగా భరించిన మహిళ

### ఆగడాలు తట్టుకోలేక మహిళా సంఘాలకు మొర..




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి4(నినాదం):** విద్యార్థుల భద్రత, సిబ్బంది సంక్షేమం చూసుకోవాల్సిన వసతి గృహం వార్డెన్‌నే కీచకుడిగా మారిన ఘటన సంచలనం రేపింది. బిడ్డలా చూసుకోవాల్సిన మహిళా వర్కర్‌పై శారీరక, మానసిక వేధింపులకు పాల్పడినట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఉన్న కాస్తో కూస్తో ఆసరా పోతుందన్న భయంతో ఇంతకాలం భరించిన సదరు వర్కర్ ఇక విసుగు చెంది మహిళా సంఘాలను మొరపెట్టుకుంది. వారు వెంటనే స్పందించి స్థానిక పోలీస్ స్టేషన్‌లోఫిర్యాదు చేశారు. ఇల్లందులో చోటుచేసుకున్న ఈ ఘటన జిల్లాలో కలకలం రేపింది. కాగా ఇటీవల ట్రైబల్ వెల్ఫేర్ వసతి గ హంలో ఉంటూ ఇంటర్ చదువుతున్న ఓ మైనర్ విద్యార్థి పరీక్ష కేంద్రంలోనే గర్భస్రావం ఘటన జరిగి వారం దాటకముందే ఎస్సీ వసతి గ హంలో వర్కర్ పట్ల కీచకుడిగా మారిన వార్డెన్ ఉదంతం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. వసతి గ హాల్లో వెలుగులోకి వస్తున్న ఈ ఘటనతో అటు విద్యార్థుల్లో, వారి తల్లిదండ్రుల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

**అసలేం జరిగిందంటే..**

ఇందుకు సంబంధించి మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలో గల ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ సంక్షేమ అధికారి కీచకుడిగా మారాడు. అక్కడ పనిచేస్తున్న ఓ మహిళా వర్కర్‌పై కన్నేసిన అతగాడు ఆమెను లోబర్చుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నించాడు. ఆమె తిరస్కరించడంతో ఆమెను విధుల పేరిట చిత్ర హింసలకు గురి చేయడం మొదలు పెట్టాడు. కుటుంబ పోషణకు ఆసరాగా ఉంటున్న ఈ చిన్న ఉద్యోగం పోతే భారం అవుతుందన్న భావనలో అతని ఆగడాలను భరిస్తూ వచ్చింది. అవికాస్త స తిమించడంతో భరించలేక ఆ మహిళ కొత్తగూడెంలో ఉన్న మహిళా సంఘాలను ఆశ్రయించింది.

వెంటనే స్పందించిన దిశా హ్యూమన్ ప్రొడక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సీతాకుమారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు రెంటపల్లి మాధవి లత, భోగ లక్ష్మి, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ కుంటాల దుర్గ, పలువురి మహిళా సంఘాల ప్రతినిధులు ఇల్లందు వెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు సైతం విచారణ చేపట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు సమాచారం.

## అన్నప్రాసన్నకు హాజరైన సర్పంచ్ వేణు



**పాలేరు, మార్చి 4( నినాదం):** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో బోయిన గోపి-మాధవి దంపతుల కుమార్తె అన్నప్రాసన్న వేడుకకు సర్పంచ్ బోయిన వేణు,హాజరై చిన్నారి పవన్ శ్రీను ఆశీర్వదించారు. అదే విధంగా అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన ఆహార నాణ్యతను పరిశీలించి పిల్లలకు పెడుతున్న ఆహారంలో ఎలాంటి లోటుబాట్లు లేకుండా చూసి మంచి ఆహారాన్ని,అందించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్,అంగన్వాడి టీచర్లు సూరేపల్లి సుజాత, ఎన్నబోయిన విజయ,శ్రీలత సామ్రాజ్యం గ్రామస్తులు పాల్గొన్నారు.



### పంచాయతీ వ్యవహారాలపై

# సర్పంచ్‌పై ఆరోపణలు

### ఎంపీడీవోకు ఉపసర్పంచ్ వినతి

**కోహెడ, మార్చి 04 (నినాదం) :** మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన సర్పంచ్ అట్ల శ్రీనివాస్‌పై గ్రామ ఉపసర్పంచ్ చింతకింది సింగరయ్య ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన తీర్మానాల రికార్డులపై సంతకం చేయమని అడిగితే "నువ్వెవరు?" అంటూ అవమానకరంగా మాట్లాడినట్లు ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన బిల్లులను గ్రామ ప్రజలకు వివరంగా తెలియజేసినందుకు తనను సర్పంచ్ సంజాయిషీ ఇవ్వమని అడిగినట్లు కూడా తెలిపారు. అంతేకాకుండా సర్పంచ్, ఉపసర్పంచ్‌కు జాయింట్ చెక్ పవర్ ఖాతాను ఇప్పటివరకు తెరవలేదని, ప్రభుత్వ నిధులు వచ్చినప్పటికీ వాటిని వినియోగించి గ్రామాభివృద్ధి పనులు చేపట్టకుండా నిల్వగా ఉంచుతున్నారని ఆరోపించారు. ఇంకా ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులపై కూడా సర్పంచ్ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని, తమపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని ఉపసర్పంచ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రోజున ఉపసర్పంచ్ చింతకింది సింగరయ్య ఎంపీడీవోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. విచారణ జరపకపోతే తదుపరి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామని ఆయన తెలిపారు.

## వంగరలో ఘనంగా హోలీ వేడుకలు

### పాల్గొన్న ఎస్సై దివ్య, సర్పంచ్ సృజన



**భీమదేవరపల్లి, మార్చి 4 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో బుధవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. వంగర పోలీస్ స్టేషన్ లో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగర ఎస్సై దివ్య మాటాడుతూ, వంగర గ్రామంలో శాంతియుత వాతావ రణంలో హోలీ పండుగ జరగడం ఎంతో సంతో షకరమన్నారు. ప్రజలందరూ ఐక్యతతో, ఆనందో త్సాహాలతో పండుగను జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ సృజన, ఉపసర్పంచ్ ఓలాల రమేష్, వార్డు సభ్యులు, మెఘన ఉమెన్స్ సొసైటీ వెల్ఫేర్ చైర్మన్ సుహాసిని, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్రవంతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామెజు మెండయ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షుడు చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి గజ్జెల రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు మర్రి దేవరాజు, సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, మాజీ యాదవసంఘం ఉపాధ్యక్షుడు మారం సతీష్, బత్తిని అశోక్,కాల్వ సంపత్, బత్తిని రాజు, రామా రపు మైసయ్య, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు. హోలీ వేడుకలు ఉత్సా హంగా సాగగా, ప్రజలు పరస్పరం రంగులు చల్లుకుం టూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

## ఆర్డీవోకు శుభాకాంక్షలు వెలువ



**చేవెళ్ల మార్చ్ 04 (నినాదం):** చేవెళ్ల నూతన ఆర్డీవో గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పార్థసింహారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి ,మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పెంటయ్య గౌడ్ ముడిమ్యాల్ మాజీ సర్పంచ్ పడాలప్రభాకర్ వైస్ ఛైర్మెన్ బేగరి రాములు,కుమ్మెర ఉప సర్పంచ్ జూలూరి పాండు గౌడ్,పామేనా మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్ కాంగ్రెస్ పార్టీ,నాయకులు మండల్ ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, ,విజయ్ గోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

### అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ కుంజా జాను



**అశ్వాపురం,మార్చి4 (నినాదం):** అశ్వాపురం మండలం తుర్రంవారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ము గూడెం గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం సర్పంచ్ కుంజా జాను సందర్శించారు. చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, కేంద్రంలో ఉన్న సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న భోజన మెనూ, గుడ్లు, పాలు తదితర పౌష్టికాహార పదార్థాల నాణ్య తపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి టీచర్లు, సిబ్బందితో మాట్లాడి పిల్లల హాజరు, ఆరోగ్య పరిస్థితి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. ప్రభు త్వం అందిస్తున్న పోషకాహారం చిన్నారులకు సమయానికి, సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలంటే అంగ న్వాడి సేవలు కీలకమని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో పరిశుభ్రతను కచ్చి తంగా పాటించాలని, అవసరమైన మౌలిక సదుపాయాల కోసం పంచాయతీ తరపున సహకారం అందిస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ హర్ష నాయక్, పంచాయతీ కార్యదర్శి రాణా ప్రతాప్, ఆశా వర్కర్ సుభద్ర, గ్రామపెద్ద బొజ్జ కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నందిమల్ల గ్రామంలో ట్రాన్స్ఫార్మర్లకు

## మరమ్మతులు చేపట్టిన సర్పంచ్



**అమరచింత, మార్చి 4, (నినాదం):** అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామంలో సర్పంచ్ రాజేందర్ రెడ్డి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు బుధవారం మరమ్మతు కార్యక్రమాలు చేపట్టారు. వేసవికాలంలో ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగ్ లేకపోవడంతో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని గ్రామ ప్రజలు సర్పంచ్ కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వేసవికాలంలో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా ట్రాన్స్ఫార్మర్ల వద్ద విద్యుత్ సిబ్బందితో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా అన్ని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద మరమ్మతు చర్యలు చేపట్టారు. సర్పంచ్ తీసుకున్న చర్యలపై గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## కౌన్సిలర్లను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



**గద్వాల ప్రతినిధి,(నినాదం):** జోగులాంబ ద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన ఏ డుగురు కౌన్సిలర్లు మాస్టర్ షేక్షావలి ఆచారి, మద్దిలేటి, ఫర్హీన్ తబ్సుమ్ మహబూబ్‌పాషా, సులోచనమ్మ,సంతోషమ్మ మైనర్ బాబు, చిన్నికృష్ణ ,యుగంధర్లను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు జయన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఘనంగా సన్మానించారు. వీరితోపాటు ఓడినాకౌన్సిలర్ అభ్యర్థులు జ్యోతి, గాయ త్రిని కూడా సన్మానించారు. వారు మాట్లాడుతూ ప్రజలు మాకు ఇచ్చిన ఈఅవకా శాన్ని సద్వినియోగం చేసుకొని మా వార్డులను అభి వృద్ధి చేస్తామని ప్రజలకు హామీఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్పతోపాటు మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్, సీని యర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంతరావు, సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకా పురం రాముడు,మాజీ జెడ్పిటిసి పులికల్ హనుమంతు, లీగల్ సెల్ అధ్యక్షుడు సురేష్ ,సీనియర్ కాంగ్రెస్‌నాయకులు ఆర్ శ్రీధర్, బూమ్‌పురం నరసింహారెడ్డి, తిప్పన్న,సురేంద్రస్వామి,మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు, రాజు నారాయణ ,ఆంజనేయులు, మరియు దేవేందర్, బసవరాజు, మరియు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ



**భీమదేవరపల్లి, మార్చి4 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మం డలంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఈజీఎస్ నిధుల ద్వారా చేపట్టనున్న పనులకు గురువారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలలకు ప్రహరీ గోడ ఎంతో అవసరమని తెలిపారు. ఈ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, ఏఈ వినయ్ రెడ్డి, జడ్పీ హెచ్ఎస్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు సంధ్య, అశోక్, వెంకటేశ్వర్లు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు సహకరించాలని నాయకులు ఈ సందర్భంగా కోరారు.

## అంకంపాలెంలో స్వచ్ఛభారత్

### పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### సర్పంచ్ మోకాళ్ల గురుమూర్తి



**దమ్మపేట, మార్చి 5(నినాదం):** మండల పరిధిలోని అంకంపాలెం గ్రామపంచాయతీలో సర్పంచ్ మోకాళ్ల గురుమూర్తి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, పంచాయతీ సిబ్బందితో కలిసి సర్పంచ్ స్వయంగా ఈ పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రజల ఆరోగ్యం కోసం గ్రామపంచాయతీ సిబ్బంది నిరంతరం కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. స్వయంగా వీధుల్లో పర్యవేక్షిస్తూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క గ్రామ పౌరుడు పరిశుభ్రతను పాటిస్తూ గ్రామ స్వచ్ఛ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని గ్రామంలోని పలు వీధులను శుభ్రం చేశారు.



చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పార్థసింహారెడ్డిని చేవెళ్ళ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విరేందేర్ రెడ్డి,గుడిమల్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ పాండు, చేవెళ్ల మాజీ ఎంపీటీసీ గుండాల రాములుతో కలసి సన్మానించిన పీసీసీ కాంపెయిన్‌కమిటీ జాయింట్ కన్వినర్ సున్నపు వసంతం మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం శాలువతో సత్కరించి పూల మొక్కతో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
(చేవెళ్ల ప్రతినిధి)

## మద్ది మేడారం అమ్మవార్ల ప్రసాదం కలెక్టర్‌కు అందజేత

### గిరిజన ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా సమ్మక్కసారలమ్మ

**నల్లబెల్లి, మార్చి 4 (నినాదం):** వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం నాగరాజు పల్లి శివారులో ఉన్న మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయం నుంచి అమ్మవార్ల ప్రసాదాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు బుధవారం భక్తి శ్రద్ధల మధ్య అందజేశారు. ఆలయ ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు కలెక్టర్‌ను,మర్యాదపూర్వకంగా కలిసి ప్రసాదం సమర్పించారు. ఈ సందర్భంగా పూజారి నాగరాజు మాట్లాడుతూ, గిరిజనుల ఆరాధ్య దేవతలైన సమ్మక్క--సారలమ్మ అమ్మవార్ల దీవెనలతో జిల్లా ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని



ఆకాంక్షించారు. ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య పూజలు, ప్రత్యేక హోమాలు, అర్చనలు భక్తి భావంతో,కొనసాగుతున్నాయని తెలిపారు. పండుగ సమయాల్లో భారీగా భక్తులు తరలివస్తుండటంతో తగిన సదుపాయాల కల్పన అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రసాదం స్వీకరించి మాట్లాడుతూ,సమ్మక్కసారలమ్మ అమ్మవార్లు గిరిజన సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో ఈ దేవతల ప్రాధాన్యం విశిష్టమని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

నూతనంగా చేవెళ్ల ఆర్డీఓ గా బాధ్యతలు స్వీకరించిన పార్థసింహ రెడ్డిని శాలువాతో సత్కరించిన చేవెళ్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కార్యదర్శి రామ్ ప్రసాద్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.
(చేవెళ్ల ప్రతినిధి)



### జీతాలు రాక కార్మికుల నిరసన...

## చెత్త సేకరణకు సర్పంచ్ ముందుకు

**అశ్వాపురం, మార్చి 4 (నినాదం):** అశ్వాపురం మండలం ఆనందాపురం గ్రామంలో ప్రజా ప్రతినిధిగా తన బాధ్య తను కార్యరూపంలో చూపిస్తూ సర్పంచ్ ముర్రం సమ్మయ్య ఆదర్శంగా నిలిచారు. గ్రామ పంచాయతీ కార్మికు లకు గత కొన్ని నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారు విధులకు హాజరుకాకపోయిన నేపథ్యంలో బుధవారం సర్పంచ్ స్వయంగా ఇంటింటికి తిరిగి చెత్తను సేక రించి డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నేను పాలకుడిని కాదు- ప్రజా సేవకుడిని. గ్రామ పరిశుభ్రత నాబాధ్యత" అని . పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొద్దునిద్ర విడిచి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పారి శుద్ధ్య పనులు స్వయంగా చేపట్టిన సర్పంచ్ చర్యలను స్థానికులు ప్రశంసి స్తున్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ముందుండి పని చేయడం ఇతర ప్రజా ప్రతినిధులకు ఆదర్శమని గ్రామ స్తులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సేవే పరమోన్నత ధర్మమని చాటిచెప్పిన ఈ చర్య గ్రామంలో చర్చనీయాం శంగా మారింది.



## అశ్వాపురంలో లైన్మెన్ దివస్ వేడుకల



**అశ్వాపురం, మార్చి 4 (నినాదం):** మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో బుధవారం లైన్మెన్ దివస్‌ను పురస్కరించుకుని విద్యుత్ శాఖ లో సేవలందిస్తున్న లైన్మెన్లకు ఘన సన్మానం నిర్వ హించారు. ఈకార్యక్రమానికి అశ్వాపురం ఏఈ మణిదీప్‌హాజరైలైన్మెన్ల సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు, వానలు, తుఫానులు వంటి ప్రతికూల పరిస్థితు ల్లోనూ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో లైన్మెన్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. విద్యుత్ అంతరాయాల సమయంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వ హించే వారిసేవలు అమూల్యమని పేర్కొన్నారు. వారి కృషిని గుర్తిస్తూ శాలువాలు, పుష్పగుచ్ఛాలతోసన్మానించి అభినందనలు తెలిపారు. లైన్మెన్లు మాట్లాడుతూ ప్రజల సహకారంతో మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫోర్‌మన్ శ్రీనివాస్, లైన్మెన్లు సాదిక్ మియా, రహీముద్దీన్, శ్రీనివాస్, చేకూరి శ్రీనివాస్, గుర్రం కృష్ణ, యోగి, కుమార్, సుబ్బారావు, శేఖర్, రాజు తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

